# అబ్బా ఏం నవ్వింది..



సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన వన్ నేనొక్కడినే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన హీరోయిన్ కృతి సనన్. కానీ ఆ తర్వాత బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తూ స్టార్ డమ్ అందుకుంది. ప్రస్తుతం హిందీలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉన్నా ఈ బ్యూటీ గురించి నిత్యం ఏదోక వార్త సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంటుంది. ఈమె ఫాలోయింగ్ నెట్టింట సపరేట్ ఫ్యాన్ పేజెస్ ఉన్నాయి. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన శారీ ఫొటోస్ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

# డ్యూయల్ రోల్‌లో విజయ్ దేవరకొండ



తెలుగు సినిమా ఇండస్ట్రీలో అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ హీరోగా మారిపోయిన నటుడు విజయ్ దేవరకొండ. ఈయన చేసిన గీతా గోవిందం సినిమా 100 కోట్లకు పైన కలెక్షన్లను రాబట్టి ఆయన్ని స్టార్ హీరోగా నిలబెట్టింది. ఇక ఇప్పుడు ఈయన చేస్తున్న సినిమాలు ఏవి కూడా అంత పెద్దగా సక్సెస్ కాకపోవడంతో ఇప్పుడు ఆచితూచి సినిమాలు సెలెక్ట్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరు డైరెక్షన్ లో ఒక సినిమా చేస్తున్నాడు. ఇక దాంతో పాటుగా రీసెంట్ గా 'రాజావారు రాణి గారు' అనే సినిమాతో మంచి గుర్తింపును సంపాదించుకున్న రవి కిరణ్ డైరెక్షన్ లో కూడా ఒక సినిమా చేయడానికి సిద్ధమయ్యాడు. రాహుల్ సాంకృత్యాయన్ డైరెక్షన్ లో 'టాక్సీవాలా ' చేశాడు. ఇక ఇప్పుడు మరోసారి ఆయన దర్శకత్వంలో నటించడానికి సిద్ధమయ్యాడు. అయితే ఈ సినిమాలో విజయ్ డ్యూయల్ రోల్ లో నటించబోతున్నట్టుగా తెలుస్తుంది. ఈ సినిమా కోసం 120 కోట్ల బడ్జెట్ ని కూడా కేటాయించినట్టుగా వార్తలైతే వస్తున్నాయి. ఇక ఈ సినిమాలో తండ్రి కొడుకులు గా విజయ్ దేవరకొండ నటించి మెప్పించడానికి రెడీ అవుతున్నాడు. ఇక ఇది పీరియాడికల్ డ్రామా ఫిల్మ్ గా కూడా తెరకెక్కబోతున్నట్టుగా సమాచారం.

# ఓటీటీలోకి వస్తున్న రొమాంటిక్ కామెడీ మూవీ



ఇటీవల కాలంలో ఓ సినిమా థియేటర్లలో విడుదలైన కొద్ది రోజుల్లోనే ఓటీటీలోకి వచ్చేసింది. ఎంత పెద్ద విజయాన్ని సాధించినప్పటికీ మహా అయితే నెల, రెండు నెలల్లోనే ఓటీటీలోకి వస్తుండడాన్ని చూస్తూనే ఉన్నాం. అయితే.. బాలీవుడ్ నటులు విక్కీ కౌశల్, సారా అలీఖాన్‌లు కీలక పాత్రలో నటించిన సినిమా 'జర హట్కే జర బచ్కే' మూవీ ఎట్టకేలకు ఓటీటీ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ గతేడాది జూన్‌లో 2 ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రొమాంటిక్ కామెడీ ఫిల్మ్‌గా రూపుదిద్దుకున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. రూ.40 కోట్లతో నిర్మించగా ఏకంగా రూ.115 కోట్లు రాబట్టింది. ఈ చిత్ర ఓటీటీ హక్కులను జియో సినిమా దక్కించుకుంది. విడుదలై 11 నెలలు అవుతున్న ఇప్పటి వరకు ఓటీటీలోకి రాలేదు. తాజాగా ఈ చిత్రాన్ని మే 17 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు జియో సినిమా వెల్లడించింది. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో అందుబాటులో ఉండనుందని చెప్పింది.

# వాట్ ఏ స్టైలిష్ లుక్ మ్యాన్..



తెలుగు సినీ పరిశ్రమలో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోలలో సందీప్ కిషన్ ఒకరు.. రొటీన్ మూవీస్ కాకుండా ఎప్పటికప్పుడు సరికొత్త కథలతో.. వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులకు ముందుకు వస్తుంటాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా తనదైన స్టైల్ లో విభిన్నమైన కథలతో రిస్క్ చేసేందుకు ముందుంటాడు ఈ కుర్ర హీరో. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ సందీప్ కెరియర్ లో ఒకమైలు రాయి అని చెప్పొచ్చు.. అలాంటి హీరో కొన్నాళ్లుగా వరుసగా డిజాస్టర్స్ అందుకున్నారు. పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కించిన మైఖేల్ చిత్రం కూడా సందీప్ కు నిరాశ మిగిలించింది. కాగా ఇటీవల విడుదలైన ఊరు పేరు భైరవకోన మూవీ మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ మూవీతో మళ్లీ ఫాంలోకి వచ్చాడు సందీప్. ఇక ఇప్పుడు ఈ హీరో చేతిలో నాలుగైదు సినిమాలు ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ఇదిలా ఉంటె సోషల్ మీడియాలో మాత్రం సందీప్ చాలా యాక్టీవ్ గా ఉంటూ.. న్యూ స్టిల్స్ తో కొత్త కొత్త ఫొటోస్ షేర్ చేస్తూ ఎంటర్టైన్ చేస్తుంటాడు. మొన్న బర్త్ డే జరుపుకున్న సందీప్ తాజాగా కొత్త ఫొటోస్ షేర్ చేసాడు.. ఇంతకుముందు పోస్ట్ చేసిన బాడీ ఫొటోస్ పై విపరీతమైన కామెంట్స్ వచ్చాయి.

# ఓంకార్ తమ్ముడు పాన్ ఇండియా సినిమా




రాజుగారి గది, హిడింబ.. పలు సినిమాలతో ప్రేక్షకులని మెప్పించాడు అశ్విన్ బాబు. ఓంకార్ తమ్ముడిగా సినీ పరిశ్రమకు పరిచయమైన అశ్విన్ ఇప్పుడు హీరోగా వరుస సినిమాలు చేస్తున్నాడు. ఇటీవల హిడింబ సినిమాతో వచ్చి అదిరిపోయే సస్పెన్స్ థ్రిల్లర్ కథతో మెప్పించాడు. త్వరలో మరో కొత్త సినిమాతో రాబోతున్నాడు అశ్విన్ బాబు. గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మాణంలో అప్సర్ దర్శకత్వంలో అశ్విన్ బాబు హీరోగా తెరకెక్కుతున్న సినిమా 'శివం భజే'. తాజాగా ఈ సినిమా టైటిల్ ప్రకటిస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో అశ్విన్ బాబు ఒంటి కాలి మీద నిలబడి ఒంటిచేత్తో మనిషిని ఎత్తేసి రౌద్ర రూపంలో ఉండగా వెనక అఘోరాలు, త్రిశూలాలు, చీకట్లో కాగడాలు, దేవుడి విగ్రహం.. ఉన్నాయి. ఈ పోస్టర్ తో సినిమాపై ఆసక్తి నెలకొంది. 'శివం భజే' టైటిల్, పోస్టర్ చూస్తుంటే శివుడి రిఫరెన్స్ తో ఈ సినిమా ఉండబోతున్నట్టు తెలుస్తుంది.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana.
Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. RNI No. TELTEL/2024/25274. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com